# సినిమా పేజీ

## "తెలుగు సినిమా"

"శ్రీ సి. వెంకటరామయ్యగారి సంపాదకత్వాన వెలువడుచున్నదీ 'తెలుగు సినిమా' మాససంచిక. దీనిలో చిత్రాలు, వ్యాసాలు, యింటర్వ్యూలు, అకర్షణీయంగానూ, విజ్ఞానోద్బోధకంగానూ, వున్నవి. నటీనటులుగూడా ఉత్సాహంతో ఉత్తేజకరమైన వ్యాసాలను 'నాట్యకళ' 'అభినయం' యిత్యాదులపై వ్రాయుచో యెక్కువ రాణిస్తుందని తోస్తుంది. ఈ మాస పత్రికను ఆంధ్రలోకము ఎక్కువ ఆదరిస్తుందని ఆశిస్తున్నాము.

★

## స్టూడియో వార్తలు.

### మాలతీమాధవం.

ఈచిత్రానికి ప్రత్యేకశోభను సూర్పించి పుష్పవల్లి ఉత్తమ ఫక్కీలో తయారు చేసింది పుల్లయ్య, చేయించింది బి. యల్. ఖేంకా, డిస్ట్రిబ్యూటర్సు గుడ్విల్ పిక్చర్సు కార్పొరేషను వారు.

భవభూతిచే రచించబడిన 'మాలతీమాధవా'న్ని మాతృక గాగొని విశ్వనాథ కవిరాజు హృదయంగమంగా రసోత్తమంగా రచించాడు కథావిధానాన్ని.

పుష్పవల్లి - భామమతి - కల్యాణి - పి. వి. సుబ్బారావు - శ్రీనివాసరావు - గారలు ఇందు పేరెన్నికగన్న నటీనటులు.

చిత్రం అన్ని విధాలా ఉత్తమోత్తమంగా ఉంటుందని రసజ్ఞులమాట.

మే నెల ప్రథమవారంలో ఆంధ్రదేశమంతటా ఒకేమాటు వదల్లు తారట పుష్పవల్లి నటవావిలాసాలు.

★

### సుమంగళి.

మేనెల 22 తేది రిలీస్ డేటు నిర్ణయించారని వార్త. సర్వగ్రహ శుభఏకాదశ స్థానఫలదాయకంటు.

★

### కాలచక్రం.

ఇదికూడా మే 20 తేదీ ప్రాంతంలో రిలీస్ చేస్తారు అని జనని జనుల అలోచిస్తున్నట్లు ఎవరో అనుకుంటున్నారని ఎవరోఎవరితోనో చెప్పినట్లు, ఎవరో నాకుచెప్పినారు.

ఇతి వోబయ్యా ప్రోక్త కాలచక్రాధ్యాయ అసంపూర్ణఘట్టః

★

### మీరాబాయి.

"ఇదో ప్రత్యేక విలక్షణాల్తో కూడుకొన్న చిత్రరాజం. ఇక్కడు రసవత్తర ఘట్టాల షూట్ చేస్తున్నట్లు స్టూడియోవార్త. ఇహ అట్టేదినాలు బట్టవు. మృగశిరకార్త్యావంతర మే విడుదల కావచ్చునని ఉహతో పిడెలుగొట్టిన చెవులను, చండికతో భ్రమసిన కళ్లను చికిలించుకుంటున్నారు ఆంధ్రదేశ రసికమ్మన్యులు.

★

ఇటీవల వార్నర్ బ్రదర్సువారి 'వారెన్' ఫిల్మును బెంగాల్ ఫిల్ము సెన్సార్సు బోర్డువారిచే నిషేధించ బడింది.

ఈ చిత్రాన్ని హిందూదేశ ప్రజలు మెచ్చుకున్నారు.

జాతీయపత్రికలుపొగిడాయి. కలకత్తా 'లైట్ హౌస్' థియేటర్లో ఒకవారం రోజులు ప్రదర్శింపబడింది.

డిస్ట్రిబ్యూటర్లు రెండోసారి యింకో థియేటర్లో రిలీజ చేయడానికి ప్రయత్నిస్తూండేసరికి ఫిల్మును నిషేధించారు. ఆశ్చర్యం! మొదట రిలీజ చేసేముందు ఫిల్ము సెన్సారుబోర్డువారు ప్రదర్శించుటకు యోగ్యమైనదని సర్టిఫై చేసినతరువాత మళ్లీ అదకూడదనడంలో ఎన్నో సందేహాలకు కారణమాతోంది.

చిత్రాన్ని నిషేధించాకే కాని సరియైనకారణాలు ప్రభుత్వంనుంచి రాలేదు.

బెంగాల్లో యీ ఫిల్మును నిషేధించారని బీహారు, మధ్యరాష్ట్రాల్లో కూడా యీచిత్రాన్ని నిషేధించారు అన్నమాటేగాని నిషేధానికి కారణం తెలియలేదు.

★

బొంబాయి ఫిల్ము సెన్సార్సుబోర్డువారు పుణ్యసంఘం "వారెన్" ఫిల్మును ప్రదర్శించడానికి అంగీకరించారు. చూపినవార్లు ఫిల్మును కొనియాడారు. ప్రజాప్రభుత్వ విషయిక చిత్రం అయినందున భారతీయులు చాల గొప్పగా పొగిడారు. సామ్రాజ్యతత్వాన్ని సూర్చి "వారెన్" యిచ్చిన అద్వితీయ వుపన్యాసంలో స్వాతంత్ర్యైక్య గల భారతీయుల భావాలు చక్కగా వెల్లడి అవుతవి.

★

## 'కథాంజలి'

### కథకులకు మనవి.

—

పోయిన సంవత్సరం జూన్ నెలలో కథాంజలి వార్షికసంచిక వెలువడింది. ఈసంవత్సరం కూడా జూన్ నెలలో "కథాంజలి" వార్షికసంచి వేయాలనుకున్నాము. ; సంచిక 68 పుటలతో ప్రత్యేకఆకర్షణలతో వుంటుంది. కథకులు తమ అమూల్య కథల్ని పత్రికల మే 20 వ తేదీలోగా మా కార్యాలయానికి పంపిస్తే కృతజ్ఞతతో అందుకుంటాం. కథలు 3, 4 పుటలకు మించకుండా వుండాలని కోరుతున్నాం. కథకులు అందరికి ప్రత్యేకంగా వ్రాయడానికి వ్యవధి లేనందున యీ పత్రికాద్వారా కథకుల సహకారాన్ని ఆపేక్షిస్తున్నాము.

—ఎడిటర్ "కథాంజలి"

జి. బి. వరదరావు.

★

## చిన్ని సవరణ.

### మీరాబాయిలో

గత 26 తేది జమీన్ రైతు ప్రకటనలో సీతారామ పిక్చర్సు ప్రొప్రయిటరు టి. నాగభూషా రెడ్డి అని వున్నది.

టి. నాగపోతరావు అని వుండవలెను.

—




4-వ బహుమతి రు 600 లు సీలు అన్సరుతో సరిగా 3 సంఖ్యలు 1 చతురములో పంపినవ్రిలకున్నూ 5-వ బహుమతి రు 400 లు హెచ్చు ఆన్సరు పంపినవారికిన్ని యివ్వబడును.

NATIONAL COMPETITION No. 9. నేషనల్ కాంపిటీషను.

గవర్నమెంటులో రిజిష్టరు అయిన కంపెనీ. రిజిష్టరు నెం. 632

దీనియొక్క సీలు ఆన్సరు యింపీరియల్ బ్యాంకు లిమిటెడ్ లో వుంచితిమి.

సీలు ఆన్సరు బ్యాంకు ఏజంటు సమక్షమున ఓపెను చేయబడును—

ప్రవేశ రుసుము రు 1-0-0 మాత్రమే ★ ముగింపుదినము 20-5-40

86

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

నెం. 8. సీలుఆన్సరు

82

| | | | |
|---|---|---|---|
| 19 | 14 | 23 | 26 |
| 24 | 25 | 20 | 13 |
| 18 | 15 | 22 | 27 |
| 21 | 28 | 17 | 16 |

యీ చతురములో 14 మొదలు 29 వరకుగల సంఖ్యలువాడి అడ్డము, నిలువు, మూలగాను, యేవరుస కూడినను 86 మొత్తము రావలెను. ఒక సంఖ్య ఒకసారిమాత్రమే వాడవలెను. తెల్ల కాగితము మీద యెన్ని చతురము లైనను వేసి పంపుకోవచ్చును. చతురము 1-కి రు 1-0-0 చొ॥ ప్రవేశరుసుము మనియార్డరుద్వారా పంపిఆట్లు కట్టిన మనియార్డరు రశీదు చతురములతో పంపవలెను. ప్రవేశరుసుములబట్టి బహుమానములు మార్చబడును. మీరు చతురము నల పంపునట్టి కవరులో యీ పత్రిక పేరు వ్రాయవలెను. సీలు ఆన్సరు యీపత్రిక ద్వారా 30-5-40 తేదిని తెలియపర్చబడును. ప్రయిజులిస్టు కొరకు అణా కవరు పంపవలెను. యీచతురములు 4 కేసి రు 2/- లకు 6 కేసి రు 3 లకు 10 కేసి రు 5 లకు 10 పైని చతురము 1-కి 0-8-0లు చొప్పున ఎన్ని చతురములైన పంపుకోవచ్చును. ఎక్కువ ఆన్సర్లు పంపినవార్కి పిన్నలు, పైనలు అలారం గడియారములు ప్రత్యేక బహుమతు లివ్వబడును. సొమ్ము పంపకుండా చతురములు పంపినయెడల అవి కేన్సల్ చేయబడును. ఈకాంపిటీషనుకు సంబంధించిన అన్ని విషయములలో మేనేజరుగారి నిర్ణాయమే కడపటిది. అదే న్యాయస్థానబద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైన షరతు. ముగింపు దినము లోపునకూడా మీపూరలో సొమ్ము మనియార్డరు చేసి చతురములు పంపుకోవచ్చును. అన్సర్లు మనియార్డర్లు యీ క్రింది అడ్రసుకు పంపవలెను.

నేషనల్ కాంపిటీషను, వాషర్మెన్ పేట, మద్రాసు.

జమీన్ రైతు

3-5-1940

## ప్రమాణ స్వీకరణ.

దేశంలోని ప్రజలు, సత్యాగ్రహం ఎప్పుడు ప్రారంభిస్తారు అని కాంగ్రెసు వారిపై ప్రశ్నవర్షం గురిపించడం జాస్తి అయ్యేటప్పటికి అ॥ భా॥ వా॥ కమిటీ వారు ఒక సత్యాగ్రహ ప్రమాణ పత్రాన్ని తయారుజేసి, అందులో ఏక్షణమంటే ఆక్షణం మృత్యుగహ్వరం జొచ్చుటకు సిద్ధంగానుండాలి అనే నియమమొకటి గూడా బెట్టి, సత్యాగ్రహం చేయదలచుకున్నవారు వీటిమీద సంతకాలు జెయ్యండి, మాకు నిజమైన సత్యాగ్రహులెందరుందున్నారో తెలియాలి, అప్పుడే మేము సత్యాగ్రహం ప్రారంభిస్తానికి వీలుంటుంది, అని జవాబిచ్చారు. దేశంలోని కాంగ్రెసు కమిటీలన్నీ సత్యాగ్రహ కమిటీలుగా మారాలన్నారు. రాష్ట్రీయ కార్యవర్గ సంఘ సభ్యులంతా సత్యాగ్రహపత్రాలపై సంతకముల జెయ్యాలనీ, అటులజేయ నిష్టములేనివారు సభ్యత్వము వదలుకోనవలెనని, నిర్బంధము లవలేశమైనా లేదని ప్రకటించారు. కాంగ్రెసువారికి కావలసింది నికరమైన, నిజమైన, నిష్కపటమైన సత్యాగ్రహసైనికులు మాత్రమే. సంఖ్యతో బనిలేదు.

ఇట్టి అగ్నిపరీక్ష పెట్టినప్పటికీ అసంఖ్యాకులు ప్రమాణముల స్వీకరిస్తున్నారు. ఒక్క యు. పి. లో 500 మందికి పైగానున్న, గుంటూరుజిల్లాలో 400 మంది పైగాను యింకా అనేకచోట్ల అనేకమంది సంతకముల చేశారు–చేస్తున్నారు. ఒకవైపున యీలా బ్రహ్మాండమైన ప్రయత్నము, రానున్న సత్యాగ్రహ సమరమునకై జరుగుచుండే సమయంలో, మఱొకవైపున రాయిగారు సత్యాగ్రహ ప్రమాణపత్రి నిబంధనావళిలో రాజీ సూచన యున్నది; రాడికల్ పార్టీవారెవ్వరు ప్రమాణముల పుచ్చుకోనవద్దని ప్రచారము గావించుట సమంజసముగా లేదు.

అన్నివర్గాలతో బాటు రాడికల్ పార్టీ వారు గూడా ఐకమత్యం ప్రాముఖ్యతను గమనించి, సకాలములో సవ్యముగా ప్రవర్తించి, ప్రమాణపత్రముల స్వీకరించి, కాంగ్రెసు సత్యాగ్రహ సమరము వెంటనే సాగించుటకు ప్రోత్సాహమివ్వవలెనని కోరుచున్నాము.

## స్వామీజీ శిక్ష.

ప్రభుత్వం రైతు ఉద్యమం మీదకు దాడివెడలుతున్నదనే దానికి ఆచార్య రంగాగారి నిర్బంధం, స్వామిజీకి 3 సం॥ శిక్ష, ఇతరరాష్ట్రాల్లో కిసాన్ నాయకుల మీద నిర్బంధ ప్రయోగాలు తార్కాణం.

కాంగ్రెసు కాలయాపనచేసేకొద్దీ దేశములో తీవ్రసంచలనం గలిగించే వర్గమంతా జైల్లోబడిపోతున్నది.

ప్రభుత్వదృష్టిలో యిదంతా కాంగ్రేసు సత్యాగ్రహ సన్నాహానికి బలహీనమయిపోతున్నది. ప్రభుత్వమే గాదు రుధిరప్రవాహ పోరాటాల నెరిగిన భౌతికప్రపంచమంతా గూడా అల్లే అనుకుంటుంది. అదీగాక ఎంత నైతిక దృష్ట్యా జూచినా భారత సముద్రమంతా ఏకసమయాన ఘూర్ణిల్లినపుడే నైతికంగా, ఆధ్యాత్మికంగా, భౌతికంగా లాభిస్తుంది. భగవదనుకూలం ఉంటుంది. ఈలా ముఖ్యశక్తుల గోల్పోవడం కాంగ్రేసుకు లాభదాయకం కాదేమో?

కావున్నే యీసమయాన భేదభావాలు మరచి మహాత్మాజీ చెప్పిన నియమాలకు సిద్ధమై కాలవిలంబము లేక పరీక్షకునగ్గి భారత కళ్యాణానికి సిద్ధపడదరుగాక యని హెచ్చరిస్తూ 'ఆలశ్యాదమృతం విషం' అన్న సూక్తిని గూడ మహాత్మజీ మరువకుందురని మా యభిప్రాయం—

## మందసా కాల్పులు

మందసా జమీందారీలో గత నెల 1-వ తేదీన జరిగిన కాల్పుల గూర్చిన్ని తదనంతరము జరిగిన పోలీసుల భీభత్స కార్యముల గూర్చిన్ని, ఒకదాని వెంటనొక రిపోర్టు అనేకములు గావస్తున్నవి. ఇచ్చటి దురంతమును విచారించుటకై ప్రభుత్వము అనధికారులతో కూడుకొనిన ఉపసంఘమును నియమించినచో ఎంతోబాగుండెడి. ప్రభుత్వం యింతవరకు ఆ మాట అనుకోలేదు. ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘమువారును, ఆం॥రా॥ కాంగ్రెసు సంఘమువారును ఇచ్చటి స్థితిగతులు విచారించుటకై వేరొక ఉపసంఘమును నియమించారు వీరు వెంటనే విచారణకు పూనాలి. మద్రాసు శాసనసభ్యులు, కార్మికనాయకులగు కరుణాకర సుబ్బారావుగారు లచ్చన్నగార్ల ప్రకటనలవలననే మనకు కాల్పుల పూర్వాపర సందర్భాలు, అచ్చటరైతులకుజరుగుచున్న అన్యాయాలు బాగా తెలియుచున్నవి. త్వరలోనే ఇచ్చటి ప్రజలకు భీతిపోవునట్లును, నష్టపడిన కుటుంబములకు పరిహారము వచ్చునట్లును, చూడవలసిన బాధ్యత రాష్ట్రీయప్రభుత్వముపై నున్నది గాన తగిన చర్య తీసుకొనవలెనని కోర్తాము.

స్వీకారం:

## యోగరత్నాకరము.

ఆయుర్వేద భూషణ, పండిత తీర్థ, శ్రీ మాన్ ఏటూరు శ్రీనివాసాచార్యులవారిచే ప్రకటింపబడిన తెనుగు యోగరత్నాకరము ప్రథమ, ద్వితీయ సంపుటాలు రెండు వందనములతో స్వీకరించితిమి.

ఆచార్యులవారు యోగరత్నాకరమును తెనుగులో ప్రకటించుటేగాక "అమృతకర" యను ఆంధ్రవ్యాఖ్యానమును గూడ రచించి దివంగత పండిత డి. గోపాలచార్యులవారి శిష్యత్వాన్ని సార్థకపరచారు.

వీరికృషి ఆంధ్ర వైద్యమండలికేగాక ఆంధ్ర అక్షరాస్యులకంతా గూడా ఉపకరింపగలదు.

చాలాచోట్ల మూలంలోబడ్డ పాఠపాట్లను గూడ దిద్ది సవరించారు. ఈ ప్రయత్నము విజ్ఞాన, ధనసమన్వితమైనది. ఇవ్విధమున ఆంధ్రదేశమునకు వీరుజేసిన సేవకు మా ధన్యవాదాలు.

అందరు చదువతగిన గ్రంథము. ప్రథమ సంపుటము రాయల్ సైజులో 868 పుటలను, ద్వితీయ సంపుటము 628 పుటలను గలిగి చక్కని అచ్చు, మంచిబైండు గలిగియున్నవి. ఒక్కొక్క సంపుటము రు 4–8–0 లు వెలగలిగియున్నది. వలయువారు డాక్టరు శ్రీమాన్ ఏటూరు శ్రీనివాసాచార్యులవారు, నెల్లూరు అని వ్రాయవలెను.

### సవరణ

15 వ పేజీలో మీరాబాయి ప్రకటనలో T. Nagapotha Reddy అనిపడినది.

**T. Nagapotha Rao** అని చదువుకోవలెను.

## ఇడుపులపాడు రైతాంగ విద్యాలయం

గుంటూరుజిల్లా రైతుసంఘాధ్యక్షుడు లక్ష్మీనారాయణగారు ఏ గ్రామ ఉపవ్యాసంమీద రైలుకు వెళ్లాక ఆ ఇడుపులపాడు గ్రామంలోనే ఈసంవత్సరం రైతాంగ విద్యాలయం పెట్టాలనుకున్నారు. రంగాగారు శిక్షపోయినా అనుకున్నట్లు ఏప్రెలు 9 తేదీనుండి ప్రారంభింపబడి యింకా జరుగుచున్నది. మేనెల తే 5 దితో తరి సమాప్తం చేయబడును.

విద్యార్థులకు కె. బి. కృష్ణ, గౌతులచ్చన్న, శ్యామసుందరరావు, ఓబులురెడ్డి, కాశిరెడ్డి, వల్లభరావు, నరసింహారావు, శ్రీ భారతీదేవిగారలున్నూ, యితర పెద్దలున్నూ, ఎన్నో విషయముల గూర్చి బోధించిరి.

ఇందులో శిక్షణపొందిన విద్యార్థులు నిరంతరం కార్మిక, కర్షక సేవయందు నిమగ్నులై భారత సౌభాగ్యమున కుపకరింతురుగాక.

## నెల్లూరు వార్తలు

### లంచ చోరీ

ఈకేసు 27 తేదీ నెల్లూరు సబ్ డివిజనల్ మేజస్ట్రీటువద్ద విచారణకురాగా ముద్దాయిల తరఫున హైకోర్టులో ట్రాన్స్ఫర్ పిటీసను పెట్టుకొంటామని కోరినందున వాయిదాయివ్వబడెను.

★

### జిల్లాడాక్టరు.

జిల్లాడాక్టరుగా ఉండిన ఆర్. గణపతియ్యరుగారు ఏప్రెలు ఆఖరులో వుద్యోగంనుండి విరమించుకొనిరి. వీరు పెద్దమనిషి, మిక్కిలి అనుభవజ్ఞుడు, సర్జనుగా గొప్పపేరుపొందినవారు. వీరిని వదలడానికి మా నెల్లూరు వప్పుకోలేదు.

★

### వడగండ్లవాన.

గత 26 తేది సాయంత్రం నెల్లూరులో వడగండ్లవాన, మాంచిగాలి కొట్టినవి. చాలా చెట్లు కొమ్మలు విరిగినవి. 2 వ కారు పైరు మిర్చి పొట్టతో ఉన్నది నష్టపడింది. గద్దం వెంకట్రామరెడ్డిగారి అరటితోట సర్వనాశనమైంది షుమారు 2 వేలు నష్టం. కొన్ని యిండ్లమీద పెంకులు గూడా ఎగిరినవి. రోడ్లంతా వడగండ్లతో నిండిపోయింది.

★

### ఇనుపగుండె.

ఈమధ్య మన పెద్ద ఆసుపత్రికి ఇనుప గుండె సప్లయి అయిందిట.

★

### మే డే ఉత్సవం

మే దినోత్సవం 1 తేది నెల్లూరు టవునులో జరిగింది. సాయంత్రం సభకు చిన్నయ్య అధ్యక్షుడు. కాంమ్రేడ్ నరిసింహం, బాలసుబ్రహ్మణ్యం గారలు మాట్లాడారు.

★

### బందెలదొడ్డిలో బర్రె ఎవరిది?

నెల్లూరు దొడ్డిలో ఒకబర్రె 20 దినాలుగా పడి ఉందిట. ఎవరిదది?

★

### కల్తీకి జుల్మానా

మా నెలలో నెయ్యి కల్తీ చేశాకని కోమల వెంకయ్యకు రు 75 లున్నూ, నీళ్లపాలు కల్తీ ఉండని కొల్లి శేషమ్మకు రు 75 లు నెల్లూరు సబ్ మేజస్ట్రీటు జుర్మానా విధించిరి.

## ఆహింసాపద నిర్వచనము

మహాత్మాగాంధి

1931 సం॥ హిందూ మహమ్మదీయ కలహములో మరణించిన గణేశ శంకర విద్యార్థియొక్క దశమసాంవత్సరిక సమయమున గాంధిమహాత్ముడు ఈ క్రింది సందేశమంపియున్నాడు:—

గణేశ శంకర విద్యార్థిగారి త్యాగము నిప్పులమైనదేమో నేను చెప్పజాలను. ఆతని సాహసము నా కెల్లప్పుడును ఉత్సాహము గొలుపుచుండును. ఆతడు చేసినత్యాగమును నేనెప్పుడు చేయుదునాయని యువ్విళ్లూరుచుండును. ఈదేశములో మరియొక గణేశశంకరవిద్యార్థి జనింపకుండుటత్యంత శోచనీయముగదా? ఆతనిస్థానము నాక్రమించుటకు మరెవ్వరును రాలేదు. గణేశశంకర విద్యార్థి అహింస దోషరహితమైనది. తలమీద గొడ్డలివ్రేటులు పడుచుండగా గణేశశంకరునికెంతె సంతోషముగా మరణింపగలిగినప్పుడేనా అహింస దోషరహితమైన దగును. ఇట్టిమరణమునకే నేనెల్లప్పుడు ఎదురుచూచుచున్నాను. ఇట్టి మరణము కలుగవలెనని స్వప్నములోగూడ తలచుచున్నాను ఆస్వప్నము నాకు అత్యంత ప్రియమైనది. ఇట్టి మరణమెంతో గొప్పదిగానుండును. ఒకవైపునుండి వాడిన బాకుపోటు, మరియొక వైపునుండి గొడ్డలిపోటు, మరియొకవైపునుండి, లాఠీదెబ్బ అన్నివైపులనుండి తన్నులు, తిట్లు పడుచుండగా నేను శాంతిభావము వీడక ఎవరిపై కోపము వహింపక సంతోషముగా నుండి ఇతరులు గూడ నిట్లు ఓర్పుకలిగి యుండవలెనని కోరగలుగుచో ముఖమునందు దరహాసము తాండవించుచుండగా, హృదయము సంతోష తరంగితమగుచుండ నేను మరణింపగలుగుచో అప్పుడే నా అహింస దోషరహితమగును. ఇట్టి అవకాశమునకై నేను ఉవ్విళ్లూరుచున్నాను. కాంగ్రెసు వాదులిట్టి అవకాశమునకై చూచుచుండవలెనని గూడ కోరుచున్నాను.

## కాంగ్రెసు కార్యదర్శి విజ్ఞాపన

రాష్ట్రీయ కాంగ్రెసుసంఘాలు కన్నింటికి అ. భా. కాం. కార్యదర్శి ఒకప్రకటనను అందజేస్తూ 15 రోజులలోకి నాటి అయినా ఏమేమిపనుల గావించినది అఖిలభారత కాంగ్రెసు కార్యాలయానికి నివేదిక పంపవలసినదని తెలియబర్చారు.

## చక్కెరమిల్లుల మొర

ఏదేశమునకునూ చక్కెర యెగుమతి చేయగూడదని భారతదేశమునకు అంతర్జాతీయ ఒడంబడికను సవరించవలెను. పౌనుకు ఇండియాలో ప్రస్తుతము చలామణిలో నున్న నాణ్యమునకున్న సంబంధము బ్రిటిషువారికి లాభకరము. అందుకని బ్రిటిషువారు ఇండియానుండే చక్కెర గొంటారు. యితరదేశములకు భారతదేశం యెగుమతిచేస్తే, తాము చవుకగా చక్కెర కొనుటకు వీలుండదని, యిండియా యితరదేశములకు చక్కెర నెగుమతి చేయరాదని నిషేధించింది. ఇది భారతీయ చక్కెరమిల్లులకు గొప్ప దెబ్బ కాబట్టి ఎగుమతి నిషేధమును తొలగించవలెనని మిల్లుల సంఘంవారు బ్రిటిషుసప్లయి మంత్రికి, వర్తకపుబోర్డుకు తంతిపంపారు.




## ఖక్సారుల డబ్బు

ఖక్సారు సంస్థవారి వివిధబ్యాంకులలో నున్న 1½ లక్ష రూపాయలను పంజాబు ప్రభుత్వము స్వాధీనపరచుకున్నది.

★

## రంగూను మతకలహాలు

హిందూ మహమ్మదీయుల కొట్లాటలు మరల ఏప్రెల్ 20 నుండి ప్రారంభమైనవి. ఇప్పటికి 18 గురు చనిపోయినారు. 175 మంది [illegible] అయినారు. 775 అరెస్టులు జరిగాయి. భారత దేశం పేరుప్రతిష్ట చెడగొట్టకండని [illegible] ఏప్రెల్ 25 నుండి నగరంలో శాం[illegible]రించింది.

## దేశవిభజన - ప్రతిఘటన

ఇటీవల పాట్నాలో బీహారురాష్ట్ర మోమిన్ సభ జరిగినది. ముస్లింలీగువారి భారతదేశ విభజన కోరికను ఖండిస్తూ, దేశాన్ని విభజించుటానికి ప్రయత్నం జరిగితే మోమిన్లు తీవ్రంగా ప్రతిఘటిస్తారని ఆసభ తీర్మానించినది.

## లక్షపౌన్ల విరాళం

[illegible] బ్రిటిషు ప్రభుత్వానికి ఒకలక్ష విరాళ మియ్యవలెనని 22 వ తేదీన సింగపూరు శాసనసభ తీర్మానించినది.

## ఖాక్సారులు

లాహోరులో తిరిగి వీరు ప్రభుత్వోత్తర్వులను ధిక్కరించుచున్నారు. పంజాబు ప్రధాని ఎదురుతిరిగే వారినందరిని అరెస్టుచేయమన్నాడు. [illegible] నుపయోగించి అరెస్టు చేస్తున్నారు.

★

నైజాము ప్రభుత్వంవారు ప్రకటించిన రాజ్యాంగ సంస్కరణములు నైజాం ఆంధ్రమహాసభవారు చర్చించి, ఏమీ సంతృప్తికరము గాలేవని [illegible] వీటిని ప్రజలంగీకరించరాదని బహిష్కరించుమనీ తీర్మానించినారు.

# అక్షర లక్షలు.

—●—

**19-వ ఆర్యవైశ్య మహాసభలో:—**

ప్రతివ్యక్తియు ప్రాణధారణకు నలయు పాడి పంటలులేక పలుపాట్లు పడుచున్నాడు. దీనత్వమెల్లెడల దిరుగులాడుచున్నది. పరబ్రహ్మ స్వరూపమగు మానవుల నుద్ధరించుటయే మాధవసేవ. దేశదాస్య విముక్తియే దివ్యఫలము. స్వరాజ్య సంగ్రామ చరిత్రలే పుణ్యకథలు. అహింసా సత్య సిద్ధాంతమే తారక మంత్రము. మహాత్మగాంధినామస్మరణమే యీనాటికి రామనామ సంస్మరణ

—శ్రీరాజా పెదసుబ్బరాయశ్రేష్టిగారు.

★

**అడగజాలనివాడు వ్యాసంలో:-**

అడగక తప్పని అవస్థలో "లేదు" అనవంకానీయదు. అలాఅనే "దాత" నొక్కడినె యీభూదేవి మోయలేదట.

వాడొకరుండె భరంబు ధాత్రికిన్;
కొనలుకావు శైలములుకావు!
పయోధులు కావు భారముల్.

★

**ఖద్దారు ఉద్యమమును గూర్చి:—**

ఖద్దారు ఉద్యమము, దానియంతట నది అంత ఉపద్రవకరము గాదు. కాని అది అంతకంటె చాల ప్రమాదకరమగు గొప్ప వ్యాధి యొక్క చిహ్నము. దానిని జూచి యెక్కువ భయపడవలసియున్నది.

—మహాత్మ గాంధి.

★

**ఆర్య వైశ్య కవి పండిత పరిషత్సభలో:—**

కవిత్వమన నిట్టిదని నిర్వచింప నసాధ్యం. కవియొక్క స్వయంజీవితము మొదలుకొని విశ్వముయొక్క విలాసము, విశ్వేశ్వరునియొక్క లీలామహాత్మ్యములవఱకు, కావ్యములందు ప్రతిబింబితములై యుండును. కావుననే "నాటకం లోకవృత్తం స్యాత్"న్నట్లు, కవిత్వము ప్రపంచము [illegible]క్క సర్వాంకషమైన చారిత్రమని చెప్ప [illegible]ను.

—శ్రీ శిఖరం కోటేశ్వరగుప్త.

★

**జిన్నాసాహెబు పిచ్చి స్కీము ను గూర్చి:—**

సమస్యయంతయు క్రొత్త పరిణామము పొందినది. ఇప్పుడు లీగుతో రాయబారములు సలుపుటగాని, ఒడంబడిక చేసుకొనుటగాని పల్లగాదు. మనము పీటముడి విప్పవలసియున్నది. ఒడంబడిక వలన దానిని విప్పుటకు వీలులేదు. కోసినగాని ముడి వీడదు. దానికి చిన్నఆపరేషను చాలదు. పెద్దఆపరేషను కావలెను.

—సెప్రూగారు.

★

**మన సినిమాలు అనే వ్యాసంలో:—**

దేహపోషణకు కొత్త మాహారం ఎలిగంగా అవశ్యకమైనా, మనో వికాసానికికూడ తగిన దోహదం చెయ్యడం అవసరమే. మద్యపానసమస్యకూ మన ప్రజల ఆర్థిక అభ్యున్నతికి ఎవిధమైన సంబంధం వున్నదో అదేవిధంగా ప్రజల ఆర్థిక, మానసిక అభ్యుదయానికి, మననాటక సినిమారంగ సమస్యలకు సన్నిహిత సంబంధం వుండక తప్పదు.

—నాట్యకళాప్రపూర్ణ టి. రాఘవ.

★

# కొమ్మారెడ్డి అస్తమయం

వీరిమరణము వినగనే రాయలసీమ యువలకులలో గొప్ప ఆశ్చర్యము కలిగింది. ఆంధ్రమాత తనపుత్రరత్నములలో నొకనిని గోల్పోయి దుఃఖములో మునిగియున్నది. ఆంధ్రమాత యేంటి? భారతదేశ మంతాకూడా.

—మో. వెం. సుబ్బయ్య.

★

ఆంధ్ర రైతాంగ ఆప్తబంధువు చనిపోయిరను వార్త దేశదౌర్భాగ్యమును సూచిస్తుంది. విశాఖపట్నం జి॥ రై॥ సం॥ తరఫున నేను వారికుటుంబమునకు సానుభూతి తెల్పుచున్నాను.

—యన్. నరసింహామూర్తి,

★

మండపా గ్రామాదులలో తిరుగుతున్న నాకీ మరణవార్త పిడుగువార్తయింది. వినినక్షణమున నెనెక్కడనుంటినో. యెవరితో మాట్లాడుచుంటినో నాకేమి తెలియలేదు. మండపా రైతులకు, మన కొమ్మారెడ్డిగారు వస్తారులే మీ కష్టముల నెరవేరుస్తారులే అని చెప్పుచున్న నాకీ మరణ వార్త నిజమా అనిపించింది.

—గొతు లత్సన్న

★

శెట్టిపల్లి అకాల మరణమువలన కలిగినవ్యాయబాధ తీరకముందే తిరిగి సత్యనారాయణమూర్తిగారి మరణవార్త విననలసివ దుర్గతిపట్టినందుకు చాలాచింతిస్తున్నాము. ఆయన జ్ఞాపకార్థం ఆం॥ రా॥ రై॥ సంఘం తరఫున జీవితచరిత్ర ప్రకటించదలచాము. గాన ఆయన జీవిత విశేషాలు, ఉపన్యాసాలు, వ్యాసాలు, ఉత్తరాలు, యెవరెవరి దిగ్గరవున్నా వున్నంతవరకు దయయుంచి నాకు వెంటనే పంపప్రార్థన.

—వేగిరెడ్డి బాలిరెడ్డి,
ఆం॥ రా॥ రై॥ సంఘం ప్రధాన కార్యదర్శి.

★

# సంతాప సభలు.

**ఇడుపులపాడు.**

శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణగారు స్వర్గస్థులైనారను వార్త విని, ఆంధ్రరైతాంగ విద్యాలయంలోని ప్రతివిద్యార్థి, ప్రతి ఉపన్యాసకుడు కన్నీరు గార్చారు. వారిమరణమునకు విచారము, వారి కుటుంబమునకు సానుభూతి తెల్పుటకై 21 తేదీన ఒకబ్రహ్మాండమైనసభను శ్రీసన్నపనేని వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతక్రింద జరిపారు.

**తెనాలి.**

వైపట్టణ కాంగ్రెసు ఆధ్వర్యం క్రింద 21 వ తేదీన బహిరంగ సభ జరుపబడి, దేశభక్తులు త్యాగధనులగు శ్రీ వేగయ్యపంతులు గ్రామణముపలనను రైతుసేవకై, అహర్నిశముల పాటుబడిన శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణగారి అకాలమరణము వలనను పశ్చిమ గోదావరిజిల్లాకు రెండు గొప్పదెబ్బలు తగిలినవని, అందుకు విచారము తెల్పుతున్నామని తీర్మానించారు.

**కొవ్వూరు**

ఇచ్చట గోదావరిజిల్లా పెల్లునల్లి జమీన్ రైతుల సభ ఆం. రా. జమీన్ రైతు సంఘాధ్యక్షులు శ్రీ మంగేశ్వరశర్మగారి అధ్యక్షత జరిగింది. రైతు బాంధవులగు శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణగారి మరణమునకు గాఢసంతాపము వెలిబుచ్చుచు, వారి ఆత్మకు శాంతికల్గుగాక యని యీ సభవారు తీర్మానించారు.

**యడగండి**

ఈ గ్రామమువారు సానుభూతిసభ జరిపి స్వాతంత్ర్య యోధుడగు సత్యనారాయణగారి మరణమునకు దుఃఖించుచూ వారి కుటుంబమునకు సానుభూతి తెల్పుచూ తీర్మానించారు.



సకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామర మందు
సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును




వెలలు వెండికన్నను చాలాసరసము.

"యవర్ శిల్వర్" & "శిల్వరైట్"

అను నూతన లోహముతో మనదేశములో తయారుకాబడు, బిందెలు, తట్టలు, గిన్నెలు, గరిటెలు, స్పూనులు వగైరా పలువిధములైన సామానులు మావద్ద విక్రయించబడును. యివి గిల్టుసామానులు కావు. వెండితో సమానముగా వుపయోగపడు గ్యారంటి సామానులు

సోల్ యేజంట్సు:—
సి. వి. శేషగిరిరావు అండు సన్సు,
సంతపేట, :: :: నెల్లూరు.

రామకృష్ణ ఖాదీభాండారం

★
ట్రంకురోడ్డు—
నెల్లూరు.
★

మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీనేటు, రాజాపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి కూడా యిస్తాం
రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు.

## 9 వ నెల్లూరుజిల్లా వ్యవసాయకూలీల సభ.

పైసభ నెల్లూరు పురమందిరములో గతనెల 28 తేదీన డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి ఆధ్యక్షతన జరిగింది. శ్రీ ప్రకాశంపంతులు వారు సభను ప్రారంభించారు.

### ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసం.

వ్యవసాయకూలీల సంఖ్య మనదేశ జనసంఖ్యలో నాల్గవవంతు. అంటే 10 కోట్లు. ప్రతి సంవత్సరానికి 50 లక్షల వంతున వీరిసంఖ్య పెరుగుచున్నది. సంవత్సరము పొడుగునా కాయకష్టముజేసి ఆహారపదార్థముల వుత్పత్తిచేసే వీరు తిన తిండి వుండనిల్లు లేక సంవత్సరానికి 9 నెలలు పస్తులుంటున్నారు. ఈ నిరుద్యోగ పటలాన్ని ఆదరించుటకు ఏ ధనిక ప్రభుత్వం వప్పుకోదు. అందులో ఏ దేశ ధనిక ప్రభుత్వం అసలే వొప్పుకోదు.

దేశంలో కార్మిక నాయకులునాగరని పేరే గాని, ఒక్కసారి వీరిని తలుచుకున్న పాపాన పోరు. బంజరు భూములను ఖరీదు లేకుండ అమ్ముకునే హక్కు లేకుండా భూమిలేనివారికి ఇవ్వదలచి [illegible] గవర్న మెంటు హఠాత్తుగా రాజీనామా యివ్వడంవలన యిది యింకో విధంగా పోతుందో అనిర్ధయం. నిరంతరం తీవ్ర ఆందోళన చేస్తేనేగాని, ఈభూములు కూలీలకు దక్కవని శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు వాక్రూచారు.

### అధ్యక్షోపన్యాసం.

ఈసభ వుత్పత్తిదారుల సభయనవచ్చును. దేశమునకు ఆహారాన్ని సృష్టించి, తమసుతెచ్చు సక్కనవారికి తీవిర ప్రమాణమును సృష్టిచేయుచు, తాము మాత్రము సగం బానిసత్వమున నుంటున్నారు. ఇట్టివారు సాలులో కొన్ని నెలలు తిండికి ఒకరిని చెయ్యిజాపడం దుర్భరస్థితి. వీరిహీనస్థితి సాకుగాకొని లాభం పొందుసంస్థలు దేశంలో అనేకం గలవు. పనుల సాగుపై నాధారపడు భూస్వాములకు పరిమితి వుండాలి. మదరాసు, ఒరిస్సా, సం. రాష్ట్రీములు గావించిన కౌలుచట్టముల జనసామాన్యాన్నింతో [illegible]రిస్తవి.

వ్యవసాయ కూలీలకు రెండు కష్టాలున్నవి. ఒకటి భూములులేక పోవటం. రెండుఋణము లుంటడం. వ్యవసాయదారులలో 100కి 54 గురు రిజిష్టరుహోల్డర్లు, 18 గురు కౌలుదార్లు, 28 కార్మికులు వున్నారు. 100 కి 33 గురు కార్మికులు మాత్రం ఋణము లేకుండా నున్నారని యిటీవల లెఖలవలన తేలింది. మిగిలినవారు100కి 75నొప్పున వడ్డీకి ఋణము చేస్తున్నారు. అవకాశము వచ్చినప్పుడు యీ ఋణభారనివృత్తికి కాంగ్రెసు ప్రభుత్వం తప్పక ప్రయత్నించాలి.

ఇక భూమిలేమి విషయమై ఒక్కటే తోచుచున్నది. దేశంలో సహకార సంఘముల స్థాపించి అవేఋణముకేసి, భూమిలేని వారలకు భూమినిచ్చి, పెట్టుబడిపెట్టి, సమిష్టి వ్యవసాయం సహకారపద్ధతులపై సాగించాలి, అని డాక్టరుపట్టాభిగారు ఉపన్యసించారు.

---

### దర్శిడివిజన్ జమీన్ రైతు కమిటీ మీటింగ్

పైకార్యవర్గసభ, పంచాయతీ కమిటీమీటింగ్ మేనెల 16 తేది దర్శి లోకల్ బోర్డు సత్రంలో జరుగును. సభ్యులెల్లరు దయచేయవలెను.

—వి. అప్పణాచార్యులు.


మీరా ప్రభావం వలన సృష్టిఅంతా నిశ్చల ప్రశాంతి అనుభవిస్తున్నది.
ఆమె అడుగుపెట్టిన చోటల్లా దేవాలయ మవుతుంది.
ప్రపంచాన్నంతా పావనంచేసిన పరమసాధ్వి మీరా.

త్యాగమూర్తి, ప్రేమమూర్తి, పవిత్రమూర్తి.

మీరాబాయి




Distributors:
Navyakala Films Ltd,
Sri Desikachari Road
MYLAPORE :: MADRAS

Producers:
Sree Sitaram Pictures
(Proprietor : T. Nagapotha Reddy)
GANDHINAGAR :: BAZWADA


### సమిష్టి శాసనోల్లంఘనము ప్రస్తుతం ప్రారంభించను

మహాత్మ గాంధీగారు సమిష్టి శాసనోల్లంఘనము ప్రారంభించ ప్రస్తుతము వీలులేదు అని తెల్పుచూ హరిజనపత్రికలో యిటీవల ఒక వ్యాసము వ్రాశారు. దానిసారాంశ మిది.

దేశములో వాతావరణము అనుకూలము గా లేదు. అజ్ఞాధిక్కారణము ప్రబలుతూ వున్నది. గయుకు కూలీకుమ మహ్య కైలునాసిన కైతులు దౌర్జన్యరహితము గా ప్రవర్తించితిమని చెప్పినను అది దౌర్జన్యసహితమే అని నాభిప్రాయము, అహింసాశాస్త్రం ప్రకారం వీరు రెండుతేరములు చేసిన వారనుమన్నారు.

రంగాగారంతవారే ఉద్దేశపూర్వకంగా క్రమశిక్షణ ఉల్లఘించినపుడు తోందరపడి సవిత్వమైన చర్యతీసుకొనగూడదని నేను గ్రహించవలసివచ్చింది.

శాసనోల్లంఘనముంటే ప్రతిపక్షులను చెనుప్ప చేయుటగాదు. శాసనోల్లంఘనమును ప్రారంభించి బ్రిటీషువారి నిర్బంధించిట్లు. యుద్ధోద్యమ [illegible] లేదు. ముస్లింలీగువారు, కాంగ్రెసు తమ్మకేయున్ను కోరుట లేదంటున్నారు. ఈలా ఒకవైపున అనుమానములు, దుర్ధి ప్రాయములు, ప్రభుత్వ ఆజ్ఞాధిక్కారణలు కాంగ్రెసు వారులే కాంగ్రెసు ఆజ్ఞను ధిక్కరించుట, సామాన్యమైనప్రజాశాసనోల్లంఘనము ప్రారంభించుటకు ప్రాగ్యం లక్షణాలు ఆలోచించాలి.

సాహసోచితంత వరకు ప్రస్తుతము శాసనోల్లంఘనము ప్రారంభించ వీలులేదు అనివ్రాశారు.

---

### ఉపాధ్యాయపండితపరిషత్తు

పై పరిషత్తు మేనెల 10, 11 తేదులలో శ్రీ కె. రామచంద్రారెడ్డి, ఎం.ఎల్.ఏ. [illegible] పంతులుగారి అధ్యక్షతన [illegible] జరుగును.

ఆంధ్రదేశంలోని పెద్దమంది కవులు, పండితులు యిందు ఉపన్యాసకులుగా నున్నారు.

10 తేదీ [illegible] 30 కు "[illegible]" అను [illegible] ప్రదర్శించబడును.

### నెల్లూరు డి॥ము॥ కోర్టులో

O S. 86/39.

[illegible] సీతమ్మ— వాది.

కాకుటూరు [illegible]రెడ్డి— ప్రతివాది.

#### ప్రతివాదికి నోటీసు.

[illegible] అగ్రహారంలో [illegible] హక్కును [illegible] స్వాధీనం [illegible] స్వాధీనం చేయించవలెనని [illegible] దావా చేయబడిన [illegible] 7—40 [illegible] వాయిదా వేయబడియున్నది. [illegible] 10 గంటలకు కోర్టుకు హాజరయి [illegible] తెలుపుకోవలెను. లేనియెడల [illegible] తీర్మానించబడునని తెల్పుకోనైనది.

[illegible] వెంకట గోవిందరావు,

వాది వకీలు

గానంలో, అభినయంలో, రసపుష్టిలో, కథానిర్మాణంలో

నవీనభారత్ వారి

# కాలచక్రం

అద్వితీయ మనిపించుకుంటుంది

మే నెలలోనే వస్తున్నది - ఎదురు చూడండి

★

మ్యూజిక్:
ప్రభల

★

డైరెక్టర్:
గోపాలరావు:
రామగోపాల్

★

కెమెరా:
టి. కె. వెంకట్రామన్

★

సౌండ్:
కే. రామచంద్రన్

★

స్టూడియో:
ప్రాగ్జ్యోతి

★

నటీనటులు: లక్ష్మీరాజ్యం, ఉమాదేవి, బందా కనకలింగేశ్వరరావు, ముంజులూరి కృష్ణరావు, నెల్లూరు నగరాజరావు, విద్వాన్ నటేశం మొదలగువారు




Producers:
The Naveena Bharath Pictures Ltd.

For Bookings:
K. RAJAGOPALA REDDY Esq.
St'Thome High Road, Mylapore, Madras.